టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
జూలై 2026
Vol. VIII, Issue 35







టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక కోర్సును అవిష్కరించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ వి.సి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్













టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
T-SAT
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
JULY 2026
Vol. VIII, Issue 35
http:softnet.telangana.gov.in

## స్కాలర్‌షిప్‌ల అండతో విద్యార్థుల విజయం



సెకండరీ ఎడ్యుకేషన్ విద్యా సంవత్సరం ప్రారంభమైంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కు వెళ్ళేవారికి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి విద్యార్థి తన కలలను సాకారం చేసుకోవాలంటే నాణ్యమైన విద్యతో పాటు ఆర్థిక భరోసా కూడా అవసరం. తెలంగాణలో ఉన్నతవిద్యలో ఇంటర్ వరకూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత విద్య, యూనిఫాం, స్టేషనరీలతో పాటు నాణ్యమైన అల్పాహారం, భోజనం ఇస్తుంది. అలాగే గ్రాడ్యుయేషన్, ఆపై స్థాయి విద్యలో అర్హులైన ప్రతీ విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో ప్రభుత్వం సాయం చేస్తుంది. ఇక ఇలాంటి భరోసాను అందించే అత్యంత ప్రభావవంతమైన మరో సాధనమే స్కాలర్‌షిప్. ప్రతిభ, ఆర్థిక పరిస్థితి, సామాజిక వెనుకబాటుతనం లేదా ప్రత్యేక ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు అందించే ఆర్థిక సహాయాన్ని స్కాలర్‌షిప్‌గా పిలుస్తారు. ప్రభుత్వం దీనికి వ్యవస్థీకృత రూపం ఇచ్చింది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే ప్రైవేట్ సంస్థలు లక్షలాది మంది విద్యార్థులకు వివిధ స్థాయిల్లో స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (NSP) ద్వారా ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, మీన్స్-కమ్-మెరిట్, సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్, ఉన్నత విద్య కోసం ప్రగతి, సాక్షం వంటి పథకాలను అమలు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ-పాస్ (ePASS) ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ తదితర వర్గాల విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ వంటి పథకాలను అందిస్తోంది. అదనంగా గురుకులాలు, సంక్షేమ శాఖల ద్వారా కూడా ప్రత్యేక విద్యా ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి.....


- ♦ ప్రత్యేక కోర్సు – టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ – మహాత్మాగాంధీ యూనివర్శిటీ
- ♦ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- ♦ పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి–సాట్ లక్ష్యం
- ♦ ఆర్ఆర్బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి–సాట్ పాఠాలు
- ♦ కరంట్ అఫైర్స్: జూన్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ♦ ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ♦ మనోమిత్ర: పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు – మొండి పట్టడం... కోపం... దూకుడు...?
- ♦ ఆరోగ్యమిత్ర: వర్షాకాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు
- ♦ రైతుమిత్ర: రైతుమిత్ర: వాతావరణ మార్పుల సవాళ్లు – రైతులకు అవకాశాలు
- ♦ చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల విశేషాలు
- ♦ టి–సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


ఈ ప్రభుత్వ పథకాలతో పాటు టాటా క్యాపిటల్ ఫండ్ స్కాలర్‌షిప్, ఆదిత్య బిర్లా స్కాలర్‌షిప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్, ఎల్‌అండ్‌టీ బిల్డ్ ఇండియా, ఫౌండేషన్ ఫర్ ఎక్సలెన్స్ (FFE) వంటి ప్రైవేట్ సంస్థల స్కాలర్‌షిప్‌లు కూడా వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న ప్రతి స్కాలర్‌షిప్ గురించి తెలుసుకుని, అర్హత ఉంటే తప్పకుండా దరఖాస్తు చేయాలి. సమయానికి దరఖాస్తు చేసి, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పిస్తే విద్యాభ్యాసానికి మరింత తోడ్పాటు దొరికి లక్ష్యసాధన సులభమవుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి జ్ఞానం, విజయాలు, కొత్త అవకాశాలను అందించాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి–సాట్*

## EDUCATION NEWS

### TG TET–2026 ఫలితాలు విడుదల




తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TG TET–2026) ఫలితాలను పాఠశాల విద్యాశాఖ జూలై 13న విడుదల చేసింది. అభ్యర్థులు అధికారిక పోర్టల్‌లో మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. క్రమం తప్పకుండా ఈ పరీక్ష నిర్వహించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో ఇది కీలక ముందడుగుగా నిలిచింది.

### CURRENT AFFAIRS

ఉద్యోగార్థులు, విద్యార్థులు జనరల్ అవేర్‌నెస్‌ను మెరుగుపరచుకోవడానికి కరెంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని టి-సాట్ అందిస్తుంది. ఇందు...

Continued on page 04

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 07

### GENERAL STUDIES

ఉద్యోగ నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' పేరుతో ప్రత్యేక డిజిటల్...

Continued on Page 04

### MANOMITHRA

పిల్లల్లో మొండి పట్టడం, కోపం, దూకుడు వంటి ప్రవర్తనా మార్పులు సాధారణ ఎదుగుదలలో భాగమా? లేక మానసిక

Continued on page 12

### RAITHUMITHRA

ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీమతి పి. సా....

Continued on page 10

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...




## ఇంటర్ విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు వేదికల్లో నిర్వహించిన జాబ్ మేళాలు ఈ వారం చివరి వరకు కొనసాగాయి. పలు ప్రైవేట్ కంపెనీలు పాల్గొని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.

## అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీ వేగవంతం

సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాల్లో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియ దాదాపు ముగిసి విధుల్లో చేరారు, పదో తరగతి, ఇంటర్ అర్హతతో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు.




## ఉద్యోగ మార్గదర్శక సేవలపై ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ దృష్టి




తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లు నిరుద్యోగ యువతకు ఆన్‌లైన్ నమోదు, కెరీర్ గైడెన్స్, స్కిల్ ట్రైనింగ్, ప్రైవేట్ ఉద్యోగాల అనుసంధాన కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించాయి, డిపార్ట్మెంట్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో వివిధ ఐటీఐలు, ఏటీసీలలో జాబ్ మేళాలను గతవారం నిర్వర్తించారు, ముఖ్యంగా ఉట్నూర్ ఐటీడీఏస్ పరిధిలోని ఏటీసీలో నిర్వహించిన జాబ్ మేళాలో 98శాతం అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం విశేషం.

## ప్రభుత్వ నియామకాలపై ఆసక్తి పెరుగుతోంది

ఈ వారం TGPSC, AIIMS బీబీనగర్, BITS హైదరాబాద్, NIT వరంగల్ తదితర సంస్థల నియామక ప్రకటనలు ఉద్యోగార్థుల్లో ఆసక్తిని పెంచాయి. డిగ్రీ, డిప్లొమా, ఇంజినీరింగ్ అభ్యర్థులకు పలు అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.




"ఆగ్రహం కలిగినప్పుడు నిగ్రహం చూపినవాడే నిజమైన బలశాలి" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## EMPLOYMENT NEWS

ఈవారం విడుదలైన ముఖ్య ఉద్యోగ, ప్రవేశ నోటిఫికేషన్లు ఇవే...

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర సంస్థల్లో పలు పోస్టులు, అలాగే నిమ్స్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో వివిధ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో రీసెర్చ్ అసిస్టెంట్, టెక్నికల్ ఆఫీసర్, మల్టిపర్పస్ అసిస్టెంట్, కమ్యూనికేషన్ స్పెషలిస్ట్ పోస్టులు
- న్యూఢిల్లీ – నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు
- మీరట్ (యూపీ) – సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ టెక్నాలజీ లో నాన్ టీచింగ్ పోస్టులు
- న్యూఢిల్లీ – సెంటర్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ లో గ్రూప్- ఎ, బి.సి పోస్టులు
- గుజరాత్ – ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- చెన్నై పోర్టు అథారిటీ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ డైరెక్టర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- ముంబై - కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ కమర్షియల్ ఎగ్జిక్యూటివ్ తదితర పోస్టులు
- టాటా మెమోరియల్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు
- మణిపూర్ - నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో టీచింగ్, నాన్ – టీచింగ్ పోస్టులు
- చెన్నై –ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ లో జూనియర్ టెక్నీషియన్, జూనియర్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు – 1213, అర్హత: బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, చివరి తేదీ: జూలై 25,
- వారణాసి - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నికల్ క్యాడర్, స్పోర్ట్స్ క్యాడర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు –28, అర్హత: డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, పీహెచ్ డీ, చివరి తేదీ: ఆగస్టు 10,



"ప్రశ్నించనిదే సమాధానం దొరకదు... ప్రయత్నించనిదే విజయమూ దక్కదు" - అబ్రహం లింకన్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## TOURISM & TRAVEL MANAGEMENT



అకడమిక్, కాంపిటేటీవ్ కంటెంట్తో పాటు టిసాట్ మరెన్నో సేవల్ని తన వీక్షకులకు అందిస్తుంది, అందులో బాగంగా యువతకు అత్యధిక ఉపాదిని కల్పించే రంగంగా అవతరిస్తున్న టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ లో ప్రత్యేక కోర్సును అందిస్తున్న మహాత్మాగాంధీ యూనివర్శిటీతో కలిసి అత్యాధునిక టూరిజం మేనేజ్మెంట్ పాఠాల్ని అందిస్తుంది. ఈవారం ఎంయూ వీసీ ప్రొపెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, డిపార్మెంట్ డీన్ ప్రొపెసర్ రవి, హెచ్ఓడీ సబినా హెరాల్డ్ లు టిసాట్ వేదికగా లైవ్ ద్వారా ఈ పాఠ్యాంశాలతో పాటు కోర్సును ప్రారంభించారు. దీన్ని రెండు సంవత్సరాల నిడివితో ఏంఏ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ పేరుతో నిర్వహిస్తున్నారు. ఏ ఏటికాఏడు జీడీపీలో అద్భుతమైన గ్రోత్ సాదిస్తున్న రంగంగా నిలుస్తున్న టూరిజం పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, టెంపుల్ టూరిజం, నేచర్ టూరిజంను కలుపుతూ ఏర్పాటు చేస్తున్న సర్క్యూట్లు, మూసీ సుందరీకరణ వంటి ప్రాజెక్టులతో ఈ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని, వాటన్నింటిని ఒడిసి పట్టుకునే విదంగా విద్యార్థుల్లో ఈ కోర్సు ద్వారా నైపుణ్యాలు పెంచుతామని వక్తలు తెలియజేసారు. ఎమర్జింగ్ ఇండస్ట్రీ ఓరియంటేషన్ కలిగిన ఇటువంటి కోర్సుల్ని అందించడానికి టిసాట్ సైతం మహాత్మాగాంధీ యూనివర్శిటీతో ఏంఓయూ కుదుర్చుకున్న విషయం విదితమే. ఇలా తెలంగాణ ప్రతిభావంతులకు ఎప్పటికప్పుడు సరికొత్త విషయాలను కార్యక్రమాలుగా రూపొందిస్తుంది టిసాట్ నెట్వర్క్.

## జూన్ - 2026 జాతీయ, అంతర్జాతీయ కరెంట్ అఫైర్స్





ఉద్యోగార్థులు, విద్యార్థులు జనరల్ అవేర్నెస్ను మెరుగుపరచుకోవడానికి కరెంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని టి-సాట్ అందిస్తుంది. ఇందులో ప్రతి నెలలో చోటుచేసుకున్న ముఖ్యమైన సంఘటనలు, జాతీయ–అంతర్జాతీయ పరిణామాలు, తెలంగాణకు సంబంధించిన విశేషాలు, ముఖ్యమైన దినోత్సవాలు, ప్రభుత్వ పథకాలు, అవార్డులు, క్రీడలు ఇలా అనేక విషయాల గురించి తెలుసుకోవచ్చు. జూన్–2026 నెలలో జరిగిన భారత్ - సౌదీ అరేబియా జల నిర్వహణ ఒప్పందం, వెనిజులాలో సంభవించిన భూకంపాలు, BRICS అగ్రికల్చర్ మినిస్టర్స్ మీటింగ్ కి సంబంధించిన ముఖ్యమైన వివరాలను తెలియజేశారు.

## CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs - Telangana Issues (Part-1) \| June - 2026 \| T-SAT |
| Current Affairs - Telangana Issues (Part-2) \| June - 2026 \| T-SAT |
| Current Affairs - National Issues (Part-1) \| June - 2026 \| T-SAT |
| Current Affairs - National Issues (Part-2) \| June - 2026 \| T-SAT |
| Current Affairs - International Issues \| June - 2026 \| T-SAT |

## *GS for all CE*




## ఉద్యోగ లక్ష్యానికి నిపుణుల బోధన, సూచనలు

ఉద్యోగ నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' పేరుతో ప్రత్యేక డిజిటల్ కార్యక్రమాలను టి-సాట్ ప్రసారం చేస్తుంది. ఇందులో భాగంగా సబ్జెక్ట్ నిపుణులు ఈ వారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్, జనరల్ సైన్స్, ఇండియన్ హిస్టరీ, వర్బల్ రీజనింగ్ పై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. పోటీ పరీక్షల సన్నద్ధతలో సరైన ప్రణాళిక ఎంత కీలకమో వివరిస్తూ, ఏ అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి, చదువును ఎలా కొనసాగించాలి అనే విషయాలపై కూడా సలహాలు ఇచ్చారు.

"మనిషి తన చేతలతోనే గొప్పవాడు అవుతాడుగానీ జన్మతః కాదు" — చాణక్యుడు

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET

Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Geography- Disaster Management- భారతదేశంలో విపత్తులు సమీక్ష(పార్ట్-1)\| G.S for All Competitive Exams |
| General Science - Chemistry - కేంద్రక రసాయన శాస్త్రం \| General Studies for All CE \| T-SAT |
| Verbal Reasoning - Series Test (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - భారతదేశంలోకి యూరోపియన్ల రాక (పార్ట్-2) \| General Studies for All CE |
| Chemistry - నిత్య జీవితంలో రసాయనాలు - మందులు \|General Studies for All Competitive Exams \| T-SAT |
| Logical Reasoning - Directions (దిక్కులు) (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| Indian History (Modern India)-భారతదేశంలో బ్రిటిష్ రాజ్యస్థాపన - పరిపాలన (Part-1) \| GS for All CE |
| Geography- Disaster Management- ప్రపంచములో విపత్తులు సమీక్ష(పార్ట్-2) \| GS for All Competitive Exams |
| Logical Reasoning - Directions (దిక్కులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| Geography- Disaster Management - Tsunami - Karanalu & Prabhavalu \| General Studies for All CE |
| General Science - Bio.Science - Poshana (జీవశాస్త్రం - పోషణ) \| General Studies for All CE \| T-SAT |
| Indian History (Modern India) - భారతదేశంలో బ్రిటిష్ రాజ్య స్థాపన - పరిపాలన ( PART-2) \| GS for All CE |
| Geography - Disaster Management - తుఫాన్లు-కారణాలు-ప్రభావాలు \| General Studies for All CE \| T-SAT |
| General Science - Biology - Human Digestive System \| General Studies for All CE \| T-SAT |
| Verbal (Logical) Reasoning - Rankings (ర్యాంకింగ్స్) \| General Studies for All Competitive Exams |
| Indian History (Modern India) - 1857 Revolt (తిరుగుబాటు) \| General Studies for All CE \| T-SAT |
| Geography - Disaster Management - వరదలు - కారణాలు - ప్రభావాలు \| General Studies for All CE \| T-SAT |
| General Science - Biology - Blood Circulation (Part-01) \| GS for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Indian History (Modern India) - సాంఘిక-మత సంస్కరణోద్యమాలు (పార్ట్-1) \| General Studies for All CE |
| General Science - Biology - Blood Circulation (Part-2) \| GS for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-2) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Indian History (Modern) - సాంఘిక, మత సంస్కరణోద్యమాలు (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Geography - Disaster Management - Earthquakes (భూకంపాలు) \| General Studies for All CE |
| General Science - Biology - Reproductive System (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Verbal Reasoning - Clocks (గడియారాలు) (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Indian History (Modern India) - Bharatha Jatheeya Congress (Part-1) \| General Studies for All CE |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-1) \| General Studies for All Competitive Exams |

"ఏ మనిషినైనా అతని బుద్ధి మాత్రమే నాశనం చేస్తుంది, కానీ అతని శత్రువులు కాదు" - గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు జూలై 13


- సాలార్‌జంగ్ మ్యూజియం ప్రధాన సేకరణ కర్త మీర్ యూసుఫ్ అలీఖాన్ (మూడవ సాలార్‌జంగ్) జననం – 1889
- నేతాజీ సుభాస్ చంద్రబోస్ జలాంతర్గామిలో జర్మనీ నుండి టోక్యో చేరుకున్నారు – 1943
- భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు మణీందర్ సింగ్ పుట్టినరోజు – 1965
- ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ రెడ్డి పుట్టినరోజు – 1937
- 14-06-2026

## చరిత్రలో ఈ రోజు జూలై 14

- ప్రపంచ రక్త దాతల దినోత్సవం – 2005
- దక్షిణ అమెరికా ఖండపు విప్లవకారుడు మరియు రాజకీయ నాయకుడు చే గెవారా జననం – 1928
- రాజా సాహెబ్ ఠాక్రే పుట్టినరోజు (ఎంఎన్ఎస్ ప్రెసిడెంట్) - 1968
- మనోహర్ మాల్గోంకర్ (భారతీయ నవలా రచయిత) మరణం – 2010
- భారతీయ పారిశ్రామికవేత్త, ఆదిత్య బిర్లా గ్రూప్ అధ్యక్షుడు కుమార్ మంగళం బిర్లా పుట్టినరోజు – 1967
- జర్మనీకి చెందిన మహిళా టెన్నిస్ క్రీడాకారిణి స్టెఫీ గ్రాఫ్ పుట్టినరోజు - 1969


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో పిరమిడ్లు, త్రిభుజాలు పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో అగ్రికల్చర్ సెక్టార్, భారతదేశ జనాభా పాఠాలతో పాటు రీజనింగ్ లో భాగంగా త్రికోణమితి, ప్రస్తారాలు అండ్ సంయోగాలు పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| RRB - ALP |
| --- |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Prism & Pyramid \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence: Problem Solving - Inequalities \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Applications of Trigonometry (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - FRBM Act, Finance Commission (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| International Relations : India & Neighboring Countries (India & China) Part-1 |
| RRB - ALP - 2026 \| Pure Maths : Trigonometry (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Agriculture Sector (Part-1) \| T-SAT |
| RRB-ALP-2026 \|Quantitative Aptitude-Triangles & It's Various Kinds Of Centres Median & Centroid(P-1) |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-2) |
| RRB - ALP - 2026 \| International Relations: India - Pakistan Relations \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Math's : Trigonometry (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Agriculture Sector (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-3) |
| RRB - ALP - 2026 \| International Relations: India - Bangladesh Relations \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Math's: Trigonometry (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - భారతదేశ జనాభా (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-4) \| TSAT |
| RRB - ALP - 2026 \| International Relations : India - Afghanisthan & India - Srilanka \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths - Trigonometry (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - భారతదేశ జనాభా (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-5) \| TSAT |
| RRB - ALP - 2026 \| International Relations : India - Maldives \| T-SAT |

"అపజయాల్ని తప్పటడుగులు అని ఎప్పుడూ అనుకోకండి, ఎందుకంటే అవే భవిష్యత్తులో మనమేం చేయకూడదో తెలిపే పాఠాలు" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...


# RRB - ALP

- RRB - ALP - 2026 | Pure Maths - Permutations & Combinations (Part-1) | T-SAT
- RRB - ALP - 2026 | Indian Economy - ద్రవ్యం (Money) | T-SAT
- RRB - ALP - 2026 | Quantitative Aptitude - Geometry- Lines, Angles & Polygons (Part-1) | TSAT
- RRB - ALP - 2026 | International Relations : India - Asian Nations - Nepal , India-Butan | T-SAT
- RRB - ALP - 2026 | Pure Maths - Permutations & Combinations (Part-1) | T-SAT
- RRB - ALP - 2026 | Indian Economy - ద్రవ్యోల్బణం (పార్ట్-1) | T-SAT

## చరిత్రలో ఈ రోజు జూలై 15

- తెలుగు జాతి గర్వించే మహాకవి శ్రీశ్రీ మరణం – 1983
- భారతీయ సామాజిక కార్యకర్త అన్నా హజారే పుట్టినరోజు – 1937
- వయొలిన్ విద్వాంసుడు ద్వారం భావనారాయణ రావు జయంతి – 1924
- ప్రపంచ ఉక్కు రాజు లక్ష్మీ నారాయణ్ మిట్టల్ పుట్టినరోజు - 1950

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ హిస్టరీలో చాళుక్యులు, కాకతీయులు పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. తెలంగాణ ఎకానమీలో ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ , తెలంగాణ పాలసీస్ అండ్ బడ్జెట్ పాఠాలతో పాటు తెలంగాణ జియోగ్రఫీలో భాగంగా తెలంగాణ మినరల్స్, తెలంగాణ నీటిపారుదల పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

"ఎంత ఎక్కువకాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం" - అంబేద్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 : PAPER 1: Telangana History: ముదిగొండ చాళుక్యులు \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Economy: Industries & Services (పరిశ్రమలు మరియు సేవలు) (Part-5) |
| TGPSC AEE - 2026: PAPER-1: Social Exclusion: Old Aged (వృద్ధులు) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Geography - తెలంగాణ నీటి పారుదల (పార్ట్ -1) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER 1: Telangana History: Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Economy: Service Sector (సేవా రంగం) (Part - 1) \|\| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER-1: Social Exclusion: జోగిని, దేవదాసి (పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Geography - తెలంగాణ నీటి పారుదల (పార్ట్ -2) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER 1: Telangana History: Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Economy: Service Sector (సేవా రంగం) (Part - 2) \|\| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : మహిళలు (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Geography - Telangana Minerals (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER 1: Telangana History: Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-3) \| T-SAT |
| TGPSC AEE - 2026: PAPER 1: Telangana Economy: Telangana Policies & Budget \|\| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : వెట్టిచాకిరి \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana History - Kakateeyulu (కాకతీయులు) (పార్ట్-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Economy - Telangana Policies \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Social Exclusion - Fluorosis \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Geography - పరిశ్రమలు మరియు సేవారంగం (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana History - రేచర్ల పద్మనాయకులు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-1)\| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Social Exclusion - Communalism (మతతత్వం) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana History - కుతుబ్ షాహీలు (పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-2)\| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Social Exclusion - Regionalism (ప్రాంతీయతత్వం ) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Geography - Telangana Tourisum Sector \| T-SAT |

““ఏదైనా విషయం గురించి కలలు కనడం సులభం, చాలా కఠినంగా కష్టపడితేనే దాన్ని సాధించుకోగలం” -

All Rights Reserved, Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు జూలై 16

- లెఫ్టినెంట్ వాలెంతినా తెరిష్కోవా మొట్టమొదటి మహిళా రోదసీ యాత్రికురాలు గా వోస్తోక్-6 రోదసీలోనికి ప్రయాణించింది – 1963
- మల్లాది రామకృష్ణ శాస్త్రి జన్మదినం (తెలుగు రచయిత) – 1905
- దేశబంధుగా ప్రసిద్ధి చెందిన చిత్తరంజన్ దాస్ మరణం – 1925
- అర్థశాస్త్ర పితామహుడిగా పేరుగాంచిన ఆడం స్మిత్ జననం – 1723
- ఫాదర్స్ డే - జూన్ 3వ ఆదివారం

### రైతుమిత్ర: వాతావరణ మార్పుల సవాళ్లు -రైతులకు అవకాశాలు




ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీమతి పి. సాధ్వి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని వాతావరణ మార్పుల సవాళ్లు -రైతులకు అవకాశాలు అనే అంశంపై మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తెలంగాణలో ఏ విధంగా ఉందో తెలిపారు. అలాగే రైతులు ఎల్‌నినో పరిస్థితుల్లో ఎలాంటి పంట రకాలను ఎంపిక చేసుకోవాలో వివరిస్తూ, మారుతున్న వర్షపాతం కారణంగా పురుగులు, తెగుళ్ల నిర్వహణ, విత్తే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించడంలో HDPS సాంకేతికత ఎలా సహాయపడుతుందో వివరించారు. చివరిగా వాతావరణ పరిస్థితుల్లో రైతులు పంట నష్టాన్ని తగ్గించుకొని లాభదాయకమైన ఖరీఫ్ సాగు చేపట్టాలని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు జూలై 17

- భాస్కర్ రావు వితోజీరావ్ జాదవ్ జయంతి (భవన కాంట్రాక్టర్) – 1867
- భారత టెన్నిసు క్రీడాకారుడు లియాండర్ పేస్ పుట్టినరోజు – 1973
- అమెరికాకు చెందిన టెన్నిసు క్రీడాకారిణి వీనస్ విలియమ్స్ పుట్టినరోజు – 1980
- బ్రిటిషు భౌతిక మరియు రసాయన శాస్త్రవేత్త విలియం క్రూక్స్ జననం – 1832
- ప్రసిద్ధ తెలుగు రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం మరణం - 1946

"మన జీవితమే మనకు ఉపాధ్యాయుడు, అది నిరంతరం మనకు పాఠాలు నేర్పుతూనే ఉంటుంది" - బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్య మిత్ర: వర్షాకాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు.



వర్షాకాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎందుకు పెరుగుతాయి? వాటి నుంచి ఎలా రక్షించుకోవాలి? అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పల్మనాలజిస్ట్ డా. టి.ఎల్.ఎన్. స్వామి శాస్త్రీయ అవగాహన కల్పించారు. జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఇన్ఫ్లుయెంజా, కోవిడ్-19, న్యుమోనియా వంటి ఇన్ఫెక్షన్ల కారణాలు, వైరల్-బ్యాక్టీరియా తేడాలు, అలాగే చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఆస్తమా, సీఓపీడీ రోగులు ఎందుకు అధిక ప్రమాదంలో ఉంటారో వివరించారు.

గాలిలో తేమ, ఉష్ణోగ్రత మార్పులు, కాలుష్యం, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఊపిరితిత్తులపై చూపే ప్రభావం, అలాగే హెచ్చరిక లక్షణాలు, ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలో వివరించారు. ఆస్తమా, సీఓపీడీ రోగుల జాగ్రత్తలు, వైరల్ తర్వాత బ్యాక్టీరియా న్యుమోనియా అవకాశాలు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వల్ల వచ్చే సమస్యలు, అవసరమైన పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ఇన్ఫ్లుయెంజా, న్యుమోకోకల్, కోవిడ్-19, RSV వ్యాక్సిన్లు, చేతుల పరిశుభ్రత, మాస్క్ వినియోగం, సరైన ఆహారం, నిద్ర, వ్యాయామం వంటి అలవాట్లు ఆరోగ్యానికి కీలకమని చెప్పారు. ఆవిరి, కషాయాలు వంటి ఇంటి చిట్కాలపై స్పష్టత ఇచ్చి, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేయకుండా నివారణ చర్యలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి, సమయానికి వైద్య సలహా తీసుకోవడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలియజేశారు.




## చరిత్రలో ఈ రోజు జూలై 18

- ఝాన్సీ మహారాణిగా పేరుగాంచిన రాణీ లక్ష్మీబాయి మరణం – 1858
- సాలీ రైడ్, అంతరిక్షంలో ప్రయాణించిన మొదటి అమెరికన్ మహిళ – 1983
- గోవా విప్లవ దినం (మొదటి సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించబడింది) – 1946
- స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మాధికారి దాదా జన్మదినం – 1899
- పండితుడు, కవి, విమర్శకుడు వేదం వేంకటరాయ శాస్త్రి మరణం – 1929

"ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం" -

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు: మొండి పట్టడం... కోపం... దూకుడు...?




పిల్లల్లో మొండి పట్టడం, కోపం, దూకుడు వంటి ప్రవర్తనా మార్పులు సాధారణ ఎదుగుదలలో భాగమా? లేక మానసిక సమస్యలకు సంకేతమా? అనే ముఖ్యమైన అంశంపై ఈ ప్రత్యేక చర్చ దృష్టి సారించింది. ప్రముఖ క్లినికల్ సైకాలజిస్టు డాక్టర్ వృశాలి రెడ్డి గారు శాస్త్రీయ ఆధారాలతో ఈ సమస్యలకు గల అసలు కారణాలు, హెచ్చరిక సంకేతాలు, మరియు తల్లిదండ్రులు గుర్తుంచుకోవాల్సిన విషయాలను సులభమైన భాషలో వివరించారు. తల్లిదండ్రుల పెంపకం, కుటుంబ వాతావరణం, స్క్రీన్ టైమ్, పాఠశాల జీవితం, ఆహారం, నిద్ర వంటి అంశాలు పిల్లల ప్రవర్తనపై చూపే ప్రభావాన్ని సమగ్రంగా చర్చించారు. పిల్లలు కోపాన్ని, భావోద్వేగాలను ఆరోగ్యకరంగా వ్యక్తపరచేలా ఎలా మార్గనిర్దేశం చేయాలి, క్రమశిక్షణను ప్రేమతో ఎలా నేర్పించాలి అనే విషయాలపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. అలాగే ADHD, ఆటిజం, ఆందోళన, డిప్రెషన్ వంటి పరిస్థితులతో ప్రవర్తనా సమస్యలకు ఉన్న సంబంధాన్ని వివరించి, ఎప్పుడు నిపుణులను సంప్రదించాలో తెలియజేశారు. పిల్లల ఆరోగ్యకరమైన మానసిక వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, క్లినికల్ సైకాలజిస్టులు కలిసి ఎలా పనిచేయాలో ఈ కార్యక్రమం స్పష్టమైన అవగాహన కల్పించింది. ప్రతి తల్లిదండ్రి తప్పక చూడాల్సిన ఈ కార్యక్రమం, పిల్లల ప్రవర్తనను సానుకూల దిశగా మలచడానికి అవసరమైన ఆచరణాత్మక మార్గదర్శకాలను అందించింది.



## చరిత్రలో ఈ రోజు జూలై 19

- సినీ రచయిత, దర్శకుడు, హాస్య బ్రహ్మ జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి మరణం – 2001
- శివసేన పార్టీ ఏర్పాటు దినం – 1966
- భారతదేశం తన జియో-స్టేషనరీ ఉపగ్రహ "ఆపిల్" ను విజయవంతంగా ప్రయోగించింది – 1981
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు – 1970
- నోబెల్ శాంతి గ్రహీత అంగ్ సాన్ సూకీ పుట్టినరోజు – 1945


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జూలై 20th

RYTHUMITRA

04:00PM – 05:00PM

జూలై 23rd

MANO MITHRA

04:00PM – 05:00PM

జూలై 24th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

జూలై 25th

VYAVASAYAM

04:00PM – 05:00PM



"గెలుపు గురించి అతిగా ఆలోచించొద్దు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో చాలు" - అబ్రహాం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూలై 21st<br>HORTICULTURE 04:00PM – 05:00PM | జూలై 20 నుంచి జూలై 26 వరకు RRB LOCO PILOT EXAMS<br>06:00 AM to 06:30 AM 06:30 AM to 07:00 AM<br>07:00 AM to 07:30 AM 07:30 AM to 08:00 AM |
| జూలై 22nd<br>SAGUCHATTALU<br>04:00PM – 05:00PM | జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>08:00PM – 08:30PM |
| జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM | జూలై 20 నుంచి జూలై 26 వరకు SBI PO EXAMINATION<br>08:00AM – 09:00AM 09:00AM – 10:00AM |
| జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>07:00AM – 07:30AM 07:30AM – 08:00AM | జూలై 26th<br>AAROGYAMITHRA 11:00AM - 12:00PM |
| జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM | జూలై 26th<br>MANOMITHRA 12:00PM – 01:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>DR. BROAU 01:00PM – 02:00PM |
| జూలై 20th<br>SPOORTHY<br>11:00AM – 12:00PM | జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: 2 (నిపుణ) | ప్రత్యేక ప్రసారాలు: విద్య (విద్య) |
|---|---|
| జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు SBI PO EXAMINATION<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు RRB LOCO PILOT EXAMS<br>09:00PM – 09:30PM 09:30PM – 10:00PM<br>10:00PM – 10:30PM 10:30PM – 11:00PM | జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>10:00AM - 11:00AM 09:00PM - 10:00PM<br><br>జూలై 20 నుంచి జూలై 26 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br><br>జూలై 20th<br>Spoorthy<br>05:00PM – 06:00PM |

T-SAT టైమ్స్

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET